# దేశ సంఘటితానికే భారత్ జోడో యాత్ర

- యాత్రకు అందుతున్న ఆదరణ అద్భుతం
- చివరి వరకు రాహుల్ యాత్రలో ఉంటా
- టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**శామ్, నవంబర్01(కెరటం ప్రతినిధి)**

దేశ ప్రజలను ఏకం చేసి ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టేందుకు, కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకే కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రను చేపట్టారని, భారత్ జోడోయాత్రకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోందని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు సంఘీభావంగా మక్తల్ దగ్గర కృష్ణా బ్రిడ్జి మీదుగా తెలంగాణలోకి రాహుల్ ప్రవేశించిన నాటి నుండి ఆయనతో పాటు పాదయాత్రలో కలిసి అడుగు వేస్తున్నారు టీపీసీసీ నాగా సీతారములు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న అప్రాజాస్వామిక విధానాలపై గళమెత్తుతూ కాంగ్రెస్ తరపున ప్రజలను మమేకం చేసేందుకు కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు రాహుల్‌గాంధీ పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. దేశంలో మతతత్వ శక్తులను బీజేపీ ప్రేరేపిస్తూ మత కలహాలు సృష్టిస్తుందని ఆరోపించారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ రానున్న రోజుల్లో అధికారంలోకి రావడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. తెలంగాణలో రాహుల్ గాంధి భారత్ జోడో యాత్ర ప్రారంభమైన నాటి నుండి ఆయన వెంటే ఉన్నానని మహారాష్ట్రలోకి ప్రవేశించే వరకు ఆయన వెంట నడవనున్నట్టు ఈ సందర్భంగా నాగా సీతారాములు తెలిపారు.



# ఇంటి పన్నులు చెల్లించండి

- గ్రామాల అభివృద్ధికి తోడ్పడండి
- మండల పంచాయతీ అధికారి భత్తిన శ్రీనివాసరావు
- మండలంలో 100శాతం ఇంటి పన్ను వసూలుకు ముమ్మర ప్రయత్నం



**శామ్, నవంబర్01(కెరటం ప్రతినిధి)**

జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల ప్రకారం పినపాక మండలంలోని 23 గ్రామపంచాయతీలలో గ్రామస్థాయి అధికారులు, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యుల సహాయ సహకారాలతో ఇంటి పనులు వసూలకు అన్ని గ్రామ పంచాయతీల్లో మొదలుపెట్టడం జరిగిందని మండల పంచాయతీ అధికారి భత్తిన శ్రీనివాసరావు తెలిపారు. పినపాక మండల ఇంటి పనుల డిమాండ్ మొత్తము. 28 46 648 రూపాయలుగా ఉందని. గత సంవత్సరం అందరి సహాయ సహకారాలతో ఇంటి పన్ను వసూలు 100శాతం వసూలు చేయబడినది. ఈ సంవత్సరం కూడా గ్రామాలలో గ్రామ ప్రజలందరూ స్వచ్ఛందంగా ఇంటి పనులు చెల్లించాలని తద్వారా గ్రామాలలో అభివృద్ధికి సహాయ సహకారాలు అందజేసిన వారవుతారని తెలిపినారు. గ్రామాల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులనుండే కాకుండా గ్రామపంచాయతీ స్వయం ప్రతిపత్తి ఆదాయం ఇంటి పన్నులు కావున గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు ఇంటి పనులు చెల్లించుటకు 100శాతం వసూలుకు తోడ్పాటు అందించాలని తెలిపినారు. మండలంలోని 23 గ్రామ పంచాయతీలకు గాను 18 గ్రామ పంచాయతీలలో ఇంటి పన్ను వసూలు చేయడం జరిగిందని, దీనిలో భాగంగా సీతారాంపురం గ్రామపంచాయతీ పరిధిలోని బొమ్మరాజుపల్లిలో, పినపాక గ్రామపంచాయతీ పరిధిలోని మెయిన్ సెంటర్లో ఇంటి పనులు వస్సులు కార్యక్రమాన్ని మండల పంచాయతీ అధికారి బత్తిన శ్రీనివాసరావు పర్యవేక్షించడం పరిశీలించుట జరిగినది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు ప్రశాంతి, రాజు, జైపాల్ రెడ్డి, నాగిని కృష్ణమూర్తి, చంద్రకుమార్, ప్రభాకర్, హుస్సేన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.





## మోదుగు కుటుంబాన్ని పరమార్శించిన పిడమర్తి

**శామ్, నవంబర్01(కెరటం ప్రతినిధి)**

మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదుగు జోగారావు అన్నయ్య కూతురు ఆకస్మిక మృతి విషయాన్ని తెలుసుకొన్న తెలంగాణ రాష్ట్ర యస్.సి. కార్పొరేషన్ మాజీ చైర్మన్ డా.పిడమర్తి.రవి కొత్తగూడంలోని రామాంజనేయ కాలనీలో గల గృహానికి వచ్చి కుటుంబాన్ని పరమార్శించి, ధైర్యాన్ని చెప్పినారు. తదనంతరం కీ.శే.చి.మినిఆర్యన పోటోకు ఘనమైన నివాళ్లు అర్పించారు. డా.పిడమర్తి.రవి వెంట రమేష్ గౌడ్,రవి, శ్రీను, వెంకన్న,సురేష్,ఉపేందర్ తదితులు పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రజా సాహిత్యానికి అధ్యుడు వట్టికోట

**శామ్, నవంబర్01(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ ప్రజా సాహిత్యానికి పాదులు వేసి ప్రాణం పోసిన ఆధ్యుడు వట్టి కోట ఆళ్వార్ స్వామి అని తెలంగాణ మలిదశ ఉద్యమ నేత జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ అన్నారు. వట్టికోట జయంతిని పురస్కరించుకొని స్థానిక జిల్లా గ్రంధాలయ సంస్థ ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రచయితగా, పాత్రికేయు నిగా, ప్రకటన కర్తగా, సేవా శీలిగా, ఉద్యమకర్తగా, కమ్యూనిస్టు నేతగా, ప్రచారకుడిగా, భాషా సాహిత్య వేత్తగా, పౌరహక్కుల నేతగా, అనేక ఉద్యమాలు పాల్గొన్నారని, తెలుగులో రాజకీయ నవలలకు ఆధ్యునిగా ఉన్నారని చెప్పారు. 1915 నవంబర్ ఒకటో తారీఖున నల్గొండ జిల్లా చెరువు మాదారం గ్రామములో జన్మించిన ఆయన అంచ లంచెలుగా ఎదిగి తెలంగాణ కీర్తిని చాటారని అన్నారు. గ్రంథాల యోద్యమంతో మొదలైన ప్రేరణ నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాసే వరకు సాగిందని చెప్పారు. నిజాం ప్రభు ఆగ్రహానికి గురై జైలు జీవితాన్ని కూడా గడిపారన్నారు. జైలు లోపల, ప్రజల మనిషి, కనువిప్పు, అగ్ని ధార లాంటి నవలలను రచించి ప్రజల చేత ఆదరణ పొందాలని చెప్పారు. బహుముఖ ప్రజ్ఞాశాలిగా ఉన్న వట్టి కోట ఆళ్వారు స్వామి తెలంగాణ వాడు కావడం మన అదృష్టమని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాళ్లు డి. వరలక్ష్మి దేవి, జి .మణి మృదుల, విద్యార్థిని విద్యార్థులు పాఠకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాగారం కాలనీలో మహిళ చట్టాల పట్ల అవగాహన

**శామ్, నవంబర్01(కెరటం ప్రతినిధి)**

నల్సా న్యూ ఢిల్లీ వారి ఆదేశాల ప్రకారం పౌరులను బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా మండల లీగల్ సర్వీసెస్ కమిటీ, కొత్తగూడెం ఆధ్వర్యంలో మారుమూల గ్రామంలో ఉన్న ప్రజలకు చట్టాల పట్ల కనీస అవగా హన కల్పించేందుకు అక్టోబర్ 31 నుంచి నవంబర్ 13 వరకు ప్రవేశపెట్టిన "ఎంపవర్మెంట్ ఆఫ్ సిటిజన్స్", "హక్ హమార" కార్యక్రమంలో భాగంగా న్యాయ అవగాహన కార్యక్రమాన్ని పాల్వంచ మండలం నాగారం కాల నీలో మహిళల చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. పారా లీగల్ వాలంటీర్ అనురాధ మహిళలకు చట్టాలపై ఉన్న హక్కులను గు రించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో సంజీవరెడ్డి, గ్రామ ప్రజలు బి.నాగమణి, పి.పద్మ, వి.విజయ, వి.నాగమణి, ఎస్.బాజు తదితరులు పాల్గొన్నారు.